**CONDUCTING MOCK INTERVIEWS**



# ఉచిత మాక్ ఇంటర్వ్యూ

**హుజూరాబాద్ టౌన్, జూలై 1:** గ్రూప్-2, ఇతర పోటీ పరీక్షల మాక్ ఇంటర్వ్యూలను స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచితంగా నిర్వహించనున్నట్లు కళశాల ప్రిన్సిపాల్ గొడి శాల పరమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల టీఎస్‌పీఎస్‌సీ, గ్రూప్-2కు ఎంపికైన అభ్యర్థులు తమ బయోడెటాతో కళాశాలకు రావాలని సూచించారు. పూర్తి వివరాలకు 9966002588, 9959711849 నంబర్లలో సంప్ర దించాలని కోరారు.

ఆంధ్రజ్యోతి Tue, 02 July 2019
https://epaper.andhrajyothy.com/c/40965212

ఈనాడు
epaper.eenadu.net

# గ్రూపు-2 నమూనా మౌఖిక పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

**హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే:** గ్రూపు- 2 నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహించనున్నట్లు హుజూ రాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ గొడిశాల పర మేశ్, కెరీర్ గైడెన్స్ విభాగం సమన్వయకర్త డాక్టర్ పాల కుర్తి దినకర్ సోమవారం తెలిపారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా గ్రూపు-2కు ఎంపికైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన బయోడేటాను అందించాలన్నారు. ఈ నెల 6 వరకు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. నమూనా మౌఖిక పరీక్షలతో గ్రూపు-2లో ఏయే అంశాలకు ప్రాధా న్యత ఉంటుందో అభ్యర్థులు తెలుసుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. సులభంగా వాటిని ఎదుర్కోవ చ్చన్నారు. అభ్యర్థులలో ఆత్మవిశ్వాసం కలుగుతుందన్నారు. వచ్చిన దరఖాస్తుల ఆధారంగా నమూనా మౌఖిక పరీక్షల నిర్వహణ తేదీలను వెల్లడిస్తామన్నారు.

Date : 02/07/2019 EditionName : TELANGANA PageNo : 02

# ఉచితంగా గ్రూప్-2 మాక్ ఇంటర్వ్యూలు

**హుజూరాబాద్‌రూరల్:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గ్రూప్-2 ఇంటర్వ్యూలకు ఎంపికై న అభ్యర్థులకు ఉచితంగా మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పరమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్వ్యూలకు వెళ్లే అభ్యర్థుల్లో భయం పొగొట్టేందుకు మెలవకులు నేర్పించనున్నట్లు ఆయన తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు 9966002588, 99597 11849 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

సాక్షి కరీంనగర్
Tue, 02 July 2019
https://epaper.sakshi.com/

# పోటీ పరీక్షల కోసం మాక్ ఇంటర్వ్యూలు

**హుజూరాబాద్ టౌన్:** గ్రూప్-2, ఇతర పోటీ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గొడిశాల పరమేశ్ తెలిపారు. సోమవారం ఆయన తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇటీవల టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2కు ఎంపికైన అభ్యర్థులు తమ పూర్తి వివరాలతో కూడిన బయోడేటాను ప్రభుత్వ కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ కో ఆర్డినేటర్ డాక్టర్ పాలకుర్తి దినకర్‌కు ఈ నెల 6వ తేదీ లోగా అందజేయాలన్నారు. పూర్తి వివరాలకు 9966002588, 9959711849 సెల్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

నమస్తే తెలంగాణ కరీంనగర్
Tue, 02 July 2019
https://epaper.ntnews.com/c/40965151